క్లుప్తంగా

వెద సాగుపై అవగాహన అవసరం

సీతానగరం: మండలంలోని మట్టి నమూనాలు చేసి వరి వెదలు వేసిన రైతులు కలుపు నివారణకు, ఎరువుల వాడకంపై అవగాహన ఏవో ఎస్.అవినాష్ అన్నారు. మండలంలోని వర్షాలు ఖరీఫ్ పంటలకు అనుకూలంగా వర్షాలు కురవడం వలన రైతులు సాగు చేస్తున్న వరి వెదలు వేసిన పొలాలను బుధవారం పరిశీలించారు. దదును చేసిన భూముల్లో వాతావరణం అనుకూలించడంతో పెదంకలాం, చినంకలాం, దయానిధిపురం, బూర్జ, నిడగల్లు తదితర గ్రామాల్లో ఇప్పటివరకూ వెయ్యి ఎకరాల్లో వరి వెదలు వేసినట్లు తెలిపారు. మరో 500 ఎకరాలలో వరి వెదలు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు సీసీ రోడ్డు


శ్మశాన వాటికకు వేస్తున్న రహదారి

సీతానగరం: కాశీపేటలో శ్మశాన వాటికకు సీసీ రోడ్డు వేస్తున్నారు. సర్పంచ్ టి.ధనంజయమ్మ విన్నపం మేరకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సూచనతో రూ.3.5 లక్షలు సీసీ రోడ్డుకు మంజూరు కగా పనులు శరవేగంగా చేయిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి మురళి తెలిపారు. త్వరలోనే ఈ రోడ్డు పనులు పూర్తవుతాయని ఆయన తెలిపారు.

చురుగ్గా పారిశుద్ధ్య పనులు


అంటిపేట కాలువల్లో చెత్తను తొలగిస్తున్న కూలీలు

సీతానగరం: మండలంలోని అంటిపేట పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ఉప సర్పంచ్ బి.తిరుపతిరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శశిభూషణరావు బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అంటిపేట గ్రామంలోని కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు జరుగుతున్నాయన్నారు. కాలువల నుంచి తీసిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తీసి చెత్తను ప్రభుత్వం సమకూర్చిన వాహనాలతో దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వెన్నెల బుచ్చింపేట, వెంకటాపురం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయించడానికి సిద్ధం చేశామన్నారు.

కలుపు మందు వాడకంపై అవగాహన


పలగరలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రావణ్

బలిజిపేట: రైతులకు కలుపు మందు వినియోగంపై అవగాహన ఎంతో అవసరమని ఏవో శ్రావణ్ అన్నారు. పలగరలో కలుపు మందు, ఎరువుల వినియోగంపై పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వెదజల్లిన వరిలో 25రోజుల తరువాత వచ్చిన కలుపు నివారణకు బిస్పైరిబాక్ సోడియం ఎకరాకు 80 నుంచి 100 ఎంఎల్ పిచికారీ చేయాలన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి మంచి దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ హేమేష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలు సరికాదు : ఎంపీపీ


మాట్లాడుతున్న ఎంపీపీ బద్నాన ప్రమీల

పాచిపెంట : ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు అదశ్యానికి వలంటీర్లే కారణమని పవన్‌కల్యాణ్ మాట్లాడడం చాలా బాధాకరమని ఎంపీపీ బద్నాన ప్రమీల అన్నారు. మంతన నివాసంలో విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే దానికి కారణం వలంటీర్లే అన్నారు. కరోనా వంటి కష్టకాలంలో సొంత కుటుంబ సభ్యుల దగ్గరికి రానటువంటి పరిస్థితుల్లో, తమ ప్రాణాలకు సైతం తెగించి కరోనాతో బాధపడుతున్న వారికి అవసరమైనటువంటి నిత్యావసర సరుకులు అందిస్తూ వారి బాగోగులు చూసుకుంటూ వలంటీర్లు సేవ చేయడాన్ని మరువరాదన్నారు. అలాంటి వలంటీర్ల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్‌కల్యాణ్ వలటీర్లకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

పవన్ వ్యాఖ్యలపై నిరసన హోరు


పాచిపెంట: పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న వలంటీర్లు

పాచిపెంట: ప్రజా సేవకులుగా పేరొందిన వలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను వలంటీర్లు బుధవారం దగ్ధం చేశారు. ముందుగా పంచాయతీ కార్యాలయం నుంచి వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. మీ సేవ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎంపీపీ బద్నాన ప్రమీల, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి, జేసీఎస్ కన్వీనర్ తట్టికాయల గౌరీశ్వరరావు, కూరాకుల కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త మామిడి పార్వతీ వలంటీర్లకు సంఘీభావం తెలుపుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటికే సంక్షేమ ఫలాలు



వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటికే సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయి. నాకు వృద్ధాప్య పింఛన్‌తో పాటు రైతు భరోసా, అమ్మ ఒడి పథకాలు వస్తున్నాయి. వలంటీర్‌కు ధ్రువ పత్రం కావాలని తెలియజేస్తే నాలుగు రోజుల్లో ధ్రువపత్రాన్ని ఇస్తున్నారు. పంటలకు కావాల్సిన ఎరువులు, పురుగుల మందులు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేస్తున్నారు. ఇటువంటి సేవలు అందిస్తున్న వారిపై అనుచిత వ్యాఖ్యలు తగవు.

– జాడ అప్పయ్య, పింఛన్‌దారు, పెదపెంకి, బలిజిపేట

వలంటీర్ వల్లే ఇల్లు వచ్చింది



వలంటీరు వల్ల ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతుంటే ఇల్లు వచ్చింది. మా వలంటీరు మావుడి అశ్వినిదత్ మాకు ఇల్లు లేదని గుర్తించి ప్రభుత్వానికి, అధికారులకు నివేదిక పంపారు. ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన సామగ్రి, నగదు అందించడంతో ఇల్లు పూర్తయింది. ఇదంతా వలంటీరు వల్లే సాధ్యమైంది. అటువంటి సేవలు అందిస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ అనుచితంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం.

– రఘు మండల శ్రావణి, మక్కువ

పింఛన్ పునరుద్ధరించారు..



ఆధార్‌లో వివరాలు తప్పుగా నమోదు కావడంతో వచ్చిన పింఛన్ ఆగిపోయింది. సమస్యను మా వలంటీరు గేదెల సింహాచలంకు చెప్పాను. తన సొంత సమస్యలా భావించి ఆధార్‌లో తప్పులు సరిదిద్దేలా చర్యలు తీసుకున్నారు. పింఛన్ మళ్లీ వచ్చేలా సహకరించాడు. అటువంటి వలంటీర్లపై విమర్శలుఎంతవరకు సమంజసం.

– ఎం.చిన్నయ్య, ఎరుకులవీధి, 24వ వార్డు, సాలూరు

ఆస్పత్రికి వచ్చి పింఛన్ ఇచ్చారు...



నేను విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే మా గ్రామం నుండి వలంటీర్ జి.పద్మ జూన్ నెలకు సంబంధించిన వృద్ధాప్య పింఛన్‌ను అందించేందుకు ఆస్పత్రికి వచ్చింది. కష్టకాలంలో వున్న నాకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్‌ను అందించింది. గత ఏడాది పండిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించేలా వలంటీర్లు సహకరించారు. వలంటీర్ సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అటువంటి వారిని పవన్‌కల్యాణ్ నిందించడం సరికాదు.

– బొబ్బిలి సింహచలంనాయుడు, పింఛన్‌దారు, పెద్దూరు, గరుగుబిల్లి మండలం

కష్టకాలంలో అండగా...



నాకు ముగ్గురు మగ పిల్లలున్నారు. అందరికీ వివాహమైంది. నా చిన్న కొడుకుతో కలిసి వుంటున్నాను. నా చిన్నకొడుకు దివ్వెల వసంతకు కరోనా సోకడంతో వీధిలో వాళ్లంతా మాట్లాడడానికి భయపడేవారు. మా వలంటీరు కార్తీక్ ధైర్యంగా మా ఇంటికి వచ్చి యోగక్షేమాలు తెలుసుకున్నాడు. తానే స్వయంగా మందులను కూడా అందజేశాడు. కరోనా సోకిన మూడు రోజుల తరువాత మా అబ్బాయికి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండడంతో పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి తరలించాడు. అప్పుడు నేను ఇంట్లో ఒక్కదాన్నే ఉండి ఇబ్బందులు పడేదాన్ని. ఇంటి వద్దనున్న నాకు కూరగాయలు, సరుకులు, పాలు వంటివి వలంటీరు బాబు అందజేశాడు. మాకు కన్నబిడ్డ కన్నా ఎక్కువగా చూసుకున్న వలంటీర్ కార్తీక్ సేవలు మరువలేం. మాలాంటి వారికి సేవలందించిన వలంటీర్లపై పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు. వారికి తక్షణమే క్షమాపణ చెప్పాలి.

– దివ్వెల సత్యవతి, పార్వతీపురం

ప్రజోపయోగ కార్యక్రమం ‘జగనన్న సురక్ష’


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

● ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: బహుళ ప్రయోజనాలను చేకూర్చే ప్రజోపయోగ కార్యక్రమం జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల జగన్నాధపురం – 1, జగన్నాధపురం – 2 సచివాలయం పరిధిలో గల 1, 2, 29, 30 వార్డులకు చెందిన ప్రజలకు జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమాలలో భాగంగా ఎమ్మెల్యే జోగారావు సచివాలయం 2 పరిధిలో జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా జారీ చేసిన 11రకాల ధ్రువీకరణ పత్రాలను సుమారుగా 1100 మందికి పైబడి ప్రభుత్వానికి ఆర్జీ పెట్టుకున్న ఆయా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరు, ఏ కుటుంబమూ కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు అన్న ఏకైక లక్ష్యంతో, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల అవసరాన్ని గుర్తించి పరిష్కరించే బాధ్యతాయుత ప్రభుత్వం మనది అని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పలు ప్రజోపయోగ పథకాలు, కార్యక్రమాలతో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్లు ఆర్.చిన్నంనాయుడు, ఆర్.బంగారు నాయుడు, వై.త్రినాథ, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాలను పెంచాలి


మాట్లాడుతున్న ఎంఈఓ 2 వెంకరమణ

సీతానగరం: నూతన విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ 2 ఎం.వెంకటరమణ సూచించారు. సూరంపేట, మరిపివలస ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు చేస్తున్న విద్యా బోధనలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలను నిర్దేశించిన సమయానికే పంపిణీ చేసినట్టు తెలిపారు. విద్యా బోధనలో విద్యార్థులకు సరికొత్త మెలకువలను నేర్పాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అమలు జరిగేలా చూడాలన్నారు.

డెంగీ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని మల్లుగూడ గ్రామంలో డెంగీ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా నివారణ సబ్‌యూనిట్ ఆఫీసర్ మోహన్‌రావు మాట్లాడుతూ డెంగీ వ్యాధికి కారణమైన దోమలు కేవలం పగటిపూట మాత్రమే కుడతాయని తెలిపారు. ఇంట్లో గానీ ఇంటి పరిసరాల్లో గానీ మురుగు నిల్వలు లేకుండా చూడాలన్నారు. కాలువలు, చెత్తాచెదారం, నీటి నిల్వలు ఉన్నచోట ఈ దోమలు ఎక్కువగా పెరుగుతాయని పేర్కొన్నారు. తగిన జాగ్రత్తలు పాటించడంతో పాటు నీరు నిల్వలు ఉండకుండా చూడాలని, దోమతెరలు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ పి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


గురుమూర్తి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీటీసీ ఏడుకొండలు

పాచిపెంట : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బుడుమూరు గురుమూర్తి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో దహన సంస్కారం ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చిన వైఎస్సార్ బీమా డబ్బులు పది వేల రూపాయలు గురుమూర్తి కుటుంబ సభ్యులకు బుధవారం స్థానిక ఎంపీటీసీ దండి కొండలరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల ఆదినారాయణ, పూసర్ల శివ, పట్నాన సింహాచలం తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటేందుకు సిద్ధంకండి


మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రసాద్

సీతానగరం: చిన్న, సన్నకారులకు ఇచ్చిన భూముల్లో ఫలసాయాన్నిచ్చే తోటలు పెంపకానికి క్షేత్ర సహాయకులు సమాయత్తం కావాలని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ఏపీవో భాను అధ్యక్షతన జేఈ కృష్ణతో పాటు టెక్నికల్, క్షేత్ర సహాయకులతో తోటలు పెంపకంపై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నకారు రైతులకు సంబంధించిన చదును చేసిన 18 ఎకరాల్లో జీడి తోటల పెంపకానికి మొక్కలు వేసేందుకు సమాయత్తం కావాలని సూచించారు. అంటిపేట నర్సరీలో పెంపకం చేసిన నీడనిచ్చే మొక్కలు రోడ్డుకు ఇరువైపులా వేతనదారులతో నాటేందుకు, వాటి సంరక్షణకు సిద్ధం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. నర్సరీలో 40 వేల నీడనిచ్చే ఫలసాయాన్నిచ్చే మొక్కలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సొంతింటి కల సాకారం


ఇళ్ల పట్టాలు అందజేస్తున్న నాయకులు

సాలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ప్రత్యేక చొరవతో పేదవాడి సొంతింటి కల సాకారమవుతుందని జేకేసీ కన్వీనర్ గిరి రఘు అన్నారు. మున్సిపాలిటీలోని 10వ సచివాలయ పరిధిలో ఉన్న 20, 21, 22 వార్డులలో పలువురు పేదలకు నెలిపర్తి 3 లే అవుట్‌లో కేటాయించిన ఇళ్ల పట్టాలను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు విషయంలో రాజన్నదొర కృషి ఎవ్వరు మరువలేనిదని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వార్డుల్లో పర్యటించిన రాజన్నదొర దృష్టికి ఇంకా పలువురు అర్హులు తమకు ఇళ్ల స్థలాలు లేవని తెలిపిన విషయాలను గుర్తు చేశారు. అప్పటికే గుమడాం, నెలిపర్తి లే అవుట్‌లలో వేలాది మందికి ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, ఇంకా అర్హులందరికీ పట్టాలు అందించే ఉద్దేశంతో ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వివరించారు. అందులో భాగంగానే నెలిపర్తి – 3 లే అవుట్ కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పిరిడి రామకృష్ణ, పిట్టా వాసు తదితరులు పాల్గొన్నారు.

కొండచిలువ హతం

గరుగుబిల్లి: మండలంలోని తులసిరామినాయుడు వలస గ్రామ సమీపంలోని నీలగిరి తోటలో హల్‌చల్ చేసిన కొండచిలువను అక్కడ పనిచేస్తున్న కొంతమంది భయాందోళనతో బుధవారం చంపేశారు. తోటలో కలుపు మొక్కలు తీస్తుండగా, అకస్మాత్తుగా 8 అడుగుల కొండచిలువ కనిపించడంతో భయంతో కర్రలతో కొట్టి హతమార్చారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

● ఎమ్మెల్యే జోగారావు


పెద పెంకిలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట:

చంద్రబాబును, ఆ పార్టీ నాయకులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని పెదపెంకిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సమకూరుతున్న లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై నమ్మకం ఉంచి మరోసారి ఆయనను సీఎం చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పెత్తనంతో ఒక పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందేవన్నారు. అందులో కూడా అవినీతి జరిగేదన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు మారాయన్నారు. ప్రజల వద్దకు పాలన అందించాలనే సంకల్పంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కొత్తగా జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు శత శాతం సేవలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. స్థానికంగా ఉండే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పాపారావు, ఎంపీపీ జి.నాగమణి, జడ్పీటీసీ రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, మండల పార్టీ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, జి.జగన్, శ్రీనివాసరావు, సిహెచ్.సత్యంనాయుడు, పలగర సహకార సంఘం అధ్యక్షుడు పకీరునాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, సర్పంచ్‌లు ఆర్.శ్రీనివాసరావు, కె.మోహనరావు, సుందరరావు, ఎంపీటీసీ రామకృష్ణనాయుడు, జి.సత్యంనాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సాగులో మెలకువలు పాటించాలి


మామిడిపల్లిలో నిర్వహిస్తున్న వైఎస్సార్ పొలంబడి

సాలూరు: పంటల సాగులో రైతులు మెలకువలను పాటించాలని ఏవో అనురాధ పండా అన్నారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పంటల సాగుపై రైతులకు అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారును ప్రధాన పొలంలో వేసే వారం రోజుల ముందు యూరియా 2 కిలోలు చల్లడం వలన నారు బలంగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. పచ్చిరొట్ట వాడడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. పంటలో చీడపీడలు వాటి నివారణ తదితర అంశాల గురించి వివరించారు. వీఏఏ సంధ్య, రైతులు పాల్గొన్నారు.

రూ.6.15 కోట్ల వ్యయంతో రోడ్ల అభివృద్ధి

● ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

వీరఘట్టం: వైఎస్సార్ సీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, పాలకొండ నియోజకవర్గంలో 16 రోడ్ల అభివృద్ధికి రూ.6.15 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. వీరఘట్టం మండలంలోని చిదిమి–పాలమెట్ట రోడ్డుకు రూ.1.40 కోట్లు, పాలకొండ మండలంలోని లుంబూరు–పెద్ద కోటిపల్లి రోడ్డుకు రూ.25 లక్షలు, అన్నవరం జంక్షన్ నుంచి డీఏవీ పబ్లిక్ స్కూల్ వరకు రోడ్డుకు రూ.20 లక్షలు, జంపరకోట పంచాయతీలోని అక్కిరాజుపేటలో సీసీ రోడ్డు, పైప్ కల్వర్టుకు రూ.10 లక్షలు, కోదులవీరఘట్టంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే సీతంపేట మండలంలోని ముత్యాలు జంక్షన్ నుంచి కోతాం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.50 కోట్లు, పెద్దవంగర గ్రామంలో సీసీ రోడ్డుకు రూ.60 లక్షలు, పి.హెచ్ రోడ్డు నుంచి దిగువ దర్బాకు సీసీ రోడ్డుకు రూ.37 లక్షలు, వలగెడ్డ నుంచి కోడిగుడ్డుగూడకు రూ.30 లక్షలు, బీటీ రోడ్డు నుంచి రూపాయి గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు, మొగదార–రామన్నగూడ రోడ్డుకు రూ.25 లక్షలు, మొగదార–మొగదారగూడ రోడ్డుకు రూ.15 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పార్వతీపురం / సాలూరు
9010204441, 9951602891
Office mail : vzmadvt@gmail.com